క్లుప్తంగా

నేడు వైఎస్సార్ సీపీ కార్యాలయం ప్రారంభం

గుడ్లూరు: గుడ్లూరులో సోమవారం వైఎస్సార్ సీపీ కార్యాలయాన్ని ప్రారంభించనున్నట్లు పార్టీ మండల కన్వీనర్ కాపులూరి కృష్ణయాదవ్, జేసీఎస్ కో ఆర్డినేటర్ గాజుల కిషోర్ తెలిపారు. వాటర్ ట్యాంక్ ఎదురుగా ఉన్న రెడ్డిపాలెంలో మధ్యాహ్నం 3 గంటలకు నియోజకవర్గ అభ్యర్థి బుర్రా మధుసూధన్ యాదవ్ కార్యాలయాన్ని ప్రారంభిస్తారన్నారు. మండలంలోని అన్ని గ్రామాల నుంచి ప్రజాప్రతినిధులు, జెడ్పీటీసీ, ఎంపీపీ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, పార్టీ ప్రజా ప్రతినిధులు, సచివాలయ కన్వీనర్లు, వార్డు మెంబర్లు, గృహ సారథులు, కార్యకర్తలు హాజరు కావాలని వారు కోరారు.

అంకితభావంతో పనిచేస్తే తగిన గుర్తింపు



రమణయ్యను సన్మానిస్తున్న ఎంఈఓలు, ఉపాధ్యాయులు

సీఎస్‌పురం(పామూరు): వృత్తినే దైవంగా భావించి ఉపాధ్యాయ వృత్తికి వన్నెతెచ్చిన వ్యక్తి మూడి రమణయ్య అని ఎంఈఓలు జె.ప్రసాదరావు, రాజాల కొండారెడ్డి అన్నారు. మండలంలోని కొండబోయినపల్లి ఎంపీపీఎస్ హెచ్ఎంగా పనిచేస్తూ ఆదివారం ఉద్యోగ విరమణ పొందిన మూడి రమణయ్యకు స్థానిక ఆర్ఎంఎస్ కల్యాణ మండపంలో ఎంఈఓలు, ఉపాధ్యాయులు, నాయకులు ఘనంగా సన్మానించారు. మాజీ ఎంపీపీ భువనగిరి వెంకటయ్య, జేసీఎస్ కన్వీనర్ బైరెడ్డి తిరుపతిరెడ్డి, బొట్లా చిరంజీవి, అంబాల చినవెంకటరెడ్డి, కమ్మనేతి వెంకటేశ్వర్లు, పామూరు జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, గంగసాని హుసేన్‌రెడ్డి, ఏపీటీఎఫ్ నాయకులు తోట శ్రీనివాసులు, షేక్.నాయబ్‌రసూల్, ఉప్పలపాడు సర్పంచ్ వై.ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ధ్యానం సర్వరోగ నివారిణి



మాట్లాడుతున్న సీనియర్ పిరమిడ్ మాస్టర్ వెంకటేశ్వర్లు

కందుకూరు రూరల్: పట్టణంలోని భగవాన్ ధ్యాన పిరమిడ్‌కేంద్రంలో శిక్షణ తరగతులు నిర్వహించారు. సీనియర్ పిరమిడ్ మాస్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ధ్యానం చేయడం ద్వారా మనుషులు ఉన్న స్థితి నుంచి ఉన్నత స్థితికి ఎదుగుతారన్నారు. ధ్యానం సర్వరోగ నివారణి అని, ధ్యానం సత్య జ్ఞాన ప్రసాదిని అని అన్నారు. పిరమిడ్ మాస్టర్ రమణయ్య, వెంకటేశ్వర్లు, బాలకోటయ్య, కృష్ణారావు, గోనుగుంట అరుణ, పద్మ, రోహిణి పాల్గొన్నారు.

నేడు యాదవుల ఆత్మీయ సమావేశం

సింగరాయకొండ(మర్రిపూడి): సింగరాయకొండ మండల కేంద్రంలోని గంజివారి కళ్యాణ మండపంలో సోమవారం ఉదయం 10.30 గంటలకు కొండపి నియోజకవర్గ స్థాయి యాదవ సామాజిక ఆత్మీయ సమావేశం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ రాష్ట్ర బీసీ విభాగం ప్రకాశం, పల్నాడు, బాపట్ల జిల్లాల ఇన్‌చార్జి, జిల్లా గొర్రెల పెంపకందారుల సహకార యూనియన్ చైర్మన్ బొట్ల రామారావు, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి యన్నాబత్తిన చిన్నా, డాక్టర్ యన్నాబత్తిన కార్తీక్, మసనం వెంకట్రావు తెలిపారు. సమావేశానికి వైఎస్సార్ సీపీ ఒంగోలు పార్లమెంటు అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి, కొండపి నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి, రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్, ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషన్ డెవలప్‌మెంట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ చైర్మన్ యనమల నాగార్జున యాదవ్, కొండపి నియోజకవర్గ పార్టీ పరిశీలకులు రాచగర్ల పిచ్చయ్య యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొంటారన్నారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల నుంచి యాదవులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ఏప్రిల్ 3 నుంచి పింఛన్ల పంపిణీ

సింగరాయకొండ(మర్రిపూడి): మండలంలో ఈనెల 3వ తేదీ నుంచి పింఛన్లు పంపిణీ చేయనున్నట్లు ఎంపీడీఓ నగేష్‌కుమారి ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం ఈ నెల పింఛన్లను గ్రామ వలంటీర్లు పంపిణీ చేయరని పేర్కొన్నారు. గ్రామ సచివాలయ సిబ్బంది పింఛను పంపిణీ చేస్తారని, లబ్ధిదారులు పెన్షన్ పుస్తకం తీసుకురావాల్సిన అవసరం లేదని, కేవలం ఆధార్ కార్డు వెంట తెచ్చుకోవాలని స్పష్టం చేశారు. ప్రాంతాల వారీగా పింఛను పంపిణీ అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

అక్రమ మద్యం స్వాధీనం

మర్రిపూడి: మండలంలోని అంకేపల్లి పంచాయతీ పరిధిలోని సన్నమూరు గ్రామంలో జమ్ముల లక్ష్మమ్మ ఇంట్లో అక్రమంగా మద్యం విక్రయిస్తుండగా 12 క్వార్టర్ సీసాలు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై శివబసవరాజు తెలిపారు. నిందితురాలిపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

ఆశీర్వదించండి..సేవకుడిలా పనిచేస్తా



దద్దాలను సన్మానిస్తున్న పూణేలోని కనిగిరి ప్రాంత వాసులు



పూణేలో జరిగిన ఆత్మీయ సమావేశంలో కనిగిరి ప్రాంతవాసులు

- వైఎస్సార్ సీపీ కనిగిరి అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్

కనిగిరి రూరల్: మనమంతా జగనన్న సైనికులం.. నేను మీలో ఒకడిని.. సామాన్యుడిని.. తనను ఆశీర్వదించండి.. మీకు సేవకుడిలా ఉంటా అని వైఎస్సార్ సీపీ కనిగిరి అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. పూణేలోని గోరుపాడిగావు ప్రాంతంలో కనిగిరి ప్రాంత వాసులతో ఆదివారం రాత్రి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ సామాన్యుడినైన తనకు ఎమ్మెల్యేగా జగన్‌మోహన్‌రెడ్డి అవకాశం కల్పించారన్నారు. బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారికి, టిప్పర్ డ్రైవర్లకు, ఉపాధి కూలీలకు సీట్లు ఇచ్చి సామాజిక సాధికారతకు సీఎం వైఎస్ జగన్ దర్పణంగా నిలిచారని కొనియాడారు. చంద్రబాబునాయుడు టిప్పర్ డ్రైవర్లకు టిక్కెట్ ఇచ్చారంటూ అవహేళనగా మాట్లాడటాన్ని ఖండించారు. ఐదేళ్ల వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో నవరత్నాల పథకాలతో పేద వర్గాల కళ్లల్లో ఆనందం నింపిన ఘనత సీఎం వైఎస్ జగన్‌దేనన్నారు. జగనన్న చేపట్టిన సంక్షేమ పథకాలు సుదీర్ఘ కాలం కొనసాగాలంటే...మీరంతా కలిసికట్టుగా పనిచేసి రానున్న ఎన్నికల్లో కనిగిరికి వచ్చి ఫ్యాన్ గుర్తుకు ఓటేసి, వేయించి తనను ఎమ్మెల్యేగా, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని ఎంపీగా అత్యధిక మెజార్టీతో గెలిపించి జగనన్నను మళ్లీ సీఎం చేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతల చెరువు సత్యన్నారాయణరెడ్డి, జెడ్పీటీసీల సంఘ అధ్యక్షుడు గుంటక తిరుపతిరెడ్డి. జెడ్పీటీసీ మేకల శ్రీనివాసుల యాదవ్, ఒకేరెడ్డి, ఎంపీపీలు మూడమంచు వెంకటేశ్వర్లు, అత్యాల జఫన్య, వైస్ ఎంపీపీ ప్రతాప్‌రెడ్డి, పాలకొల్లు మల్లికార్జునరెడ్డి, ఎస్‌కే బుజ్జీ, మేకల బాబు, బైరెడ్డి శ్రీనివాసులరెడ్డి, నన్నసాని వెంకటేశ్వర్లు, ఆంథోని, మాధవరెడ్డి, ఇండ్లా బాలయ్య, ఓబయ్య, కల్లూరి రామిరెడ్డి, భాస్కర్‌రెడ్డి, ఎం రవి, రమేష్, బి. వెంకటేశ్వర్లు, వెన్నపూస సాగర్‌రెడ్డి, ఎలీషా, రోహన్, ఎం నారాయణరెడ్డి, ప్రకాష్, కందుల నారాయణరెడ్డి, జయరెడ్డి, ముత్యాల నారాయణరెడ్డి, మాబు, శేఖర్, ఓమెగా రామిరెడ్డి, గట్ల విజయభాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. తొలుత దద్దాల నారాయణ యాదవ్‌కు ఘన స్వాగతం పలికారు. మేళతాళాలతో భారీ ర్యాలీ నిర్వహించి బ్రహ్మరథం పట్టారు. అనంతరం పూణేలో కనిగిరి ప్రాంతానికి చెందిన పలువురు టీడీపీ శ్రేణులు వైఎస్సార్ సీపీలో చేరారు. వీరికి పార్టీ కండువాలు వేసి దద్దాల నారాయణ ఆహ్వానించారు. చెర్లోపల్లి గ్రామానికి చెందిన 75 కుటుంబాలు, చెన్నపునాయునిపల్లికి చెందిన 12 కుటుంబాలు, కొండబోయినపల్లి ఎస్సీకాలనీకి చెందిన 9 కుటుంబాలు దద్దాల సమక్షంలో పార్టీలో చేరారు.



పార్టీలోకి ఆహ్వానిస్తున్న దద్దాల నారాయణ యాదవ్

సంక్షేమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి



ఇంటింటి ప్రచారంలో దద్దాల మంజు భార్గవి, చైర్మన్ గఫార్, ఏఎంసీ మాజీ చైర్మన్ సరితారెడ్డి

కనిగిరి రూరల్: ప్రతి ఇంటి సంక్షేమ పథకాన్ని అందించిన వైఎస్సార్ సీపీ ప్రభుత్వాని మళ్లీ ఆశీర్వదించాలని వైఎస్సార్ సీపీ కనిగిరి అభ్యర్థి దద్దాల నారాయణ సతీమణి దద్దాల మంజు భార్గవి అన్నారు. పట్టణంలోని 11వ వార్డు కాశిరెడ్డి నగర్‌లో మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ ఆధ్వర్యంలో ఇంటింటికి వైఎస్సార్ సీపీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలను అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దేనన్నారు. నవరత్నాల పథకాలతో ప్రతి ఇంట్లో రూ.లక్ష నుంచి రూ 20 లక్షల వరకు లబ్ధి చేకూరిందన్నారు. మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, ఏఎంసీ మాజీ చైర్మన్ వైఎం సరితారెడ్డి లు మాట్లాడుతూ సంక్షేమ లబ్ధిదారులంతా త్వరలో జరిగే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటేసి, వేయించి దద్దాల నారాయణను ఎమ్మెల్యేగా, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఎంపీగా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వాసవీసత్ర సముదాయ జాతీయ అధ్యక్షుడు దేవకి వెంకటేశ్వర్లు, పార్టీ రాష్ట్ర కార్యదర్శులు తమ్మినేని సుజాత, బసిరెడ్డి పిచ్చిరెడ్డి, రాపూరి అంజయ్య, ఎస్‌కే జిలానీ, శ్రీరాం సతీష్, చెరుకూరి కాశయ్య, స్థానిక నాయకులు రాపూరి కొండయ్య, శ్రీను, వెంకటేశ్వర్లు, కొండయ్య, రహిమాన్, మీరావలి, ఖాశింవలి, నాగూర్‌వలి, భారతీ, నాగమణి, నాగూర్‌బీ, పిల్లి లక్ష్మీ నారాయణరెడ్డి, పండ్ల ఖాదర్, మస్తాన్, పి.సుబ్బారావు, సయ్యద్ రసూల్, చాంద్ బాషా, జిలానీ, పఠాన్ బుడే, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

కనిగిరి రూరల్: నవరత్నాల సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎం చేయాలని జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, ఎంపీపీ దంతులూరి ప్రకాశం అన్నారు. మండలంలోని జమ్ములమడక, యల్లంవారిపల్లి, వెంకన్నపల్లి గ్రామ పంచాయతీల్లో గడప గడపకు వైఎస్సార్ సీపీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలు అమలు చేసినట్లు చెప్పారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు సూరసాని మోహన్‌రెడ్డి, ఎంపీటీసీ హాజరత్తమ్మ, చిలకల శివరామిరెడ్డి, సర్పంచ్ పాశం కొండయ్య, మాజీ ఎంపీటీసీ మండాది కృష్ణారెడ్డి, సేవాదళ్ అధ్యక్షుడు శ్రీహరిరెడ్డి, సిద్ధారెడ్డి, దాదిరెడ్డి మాలకొండారెడ్డి, మూలే మాలకొండారెడ్డి, మహేంద్రారెడ్డి, మార్తాల వెంకటేశ్వరరెడ్డి, మూలే గోపాల్‌రెడ్డి, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



గ్రామాల్లో ప్రచారం చేస్తున్న జెడ్పీటీసీ కస్తూరిరెడ్డి, ఎంపీపీ ప్రకాశం

సామాన్యులంటే చంద్రబాబుకు చులకన

- టిప్పర్ డ్రైవర్ ఎమ్మెల్యేగా పోటీ చేయకూడదా..?
- పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి ధ్వజం
- పేదల్ని గుర్తించిన నాయకుడు సీఎం వైఎస్ జగన్



మాట్లాడుతున్న పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి

కనిగిరి రూరల్: 'గతంలో దళితులు, నాయి బ్రాహ్మణులను చులకన చేసి మాట్లాడాడు..మళ్లీ ఇప్పుడు టిప్పర్ డ్రైవర్లకు ఎమ్మెల్యే సీటు నా అంటూ హేళన చేస్తున్నాడు. చంద్రబాబుకు సామాన్యులంటే చులకన భావమని పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఆదివారం మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అధ్యక్షతన విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి(బన్నీ) మాట్లాడుతూ చంద్రబాబుకు మతిస్థిమితం లేక ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నాడని తీవ్రంగా ధ్వజమెత్తారు. పేద, బడుగు బలహీన వర్గాలంటే చంద్రబాబు దృష్టిలో కేవలం ఓట్లు వేసే వారిగా కన్పిస్తున్నారని తీవ్రంగా మండిపడ్డారు. చట్టసభలకు సామాన్యుడు పోటీ చేస్తుంటే చంద్రబాబుకు ఎంతకంత చులకన అని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సామాన్యులకు సైతం అందలం ఎక్కిస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనని కొనియడారు. పేదలకు, బడుగు, బలహీన వర్గాల వారికి చట్ట సభలకు పంపించాలనే ఉన్నత సంకల్పంతో సీఎం వైఎస్ జగన్ శింగనమల స్థానానికి టిప్పర్ డ్రైవర్ వీరాంజనేయులకు ప్రకటించారన్నారు. దీనిని స్వాగతించాల్సింది పోయి అవహేళన చేయడం చంద్రబాబు నీచత్వానికి నిదర్శనమన్నారు. మనమంతా ఐక్యతగా కలిసి పనిచేసి ఎమ్మెల్యేగా దద్దాల నారాయణ యాదవ్‌ను, ఎంపీగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి కనిగిరి కొండపై మళ్లీ వైఎస్సార్ సీపీ జెండాను ఎగరవేసి జగనన్నను మళ్లీ సీఎం చేద్దామని పిలుపునిచ్చారు. మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, జెడ్పీటీసీ కస్తూరిరెడ్డి, ఎంపీపీ ప్రకాశం, పార్టీ రాష్ట్ర కార్యదర్శులు డాక్టర్ పెరుగు మురళీ, టి.సుజాత, ఎస్‌కే జిలానీ, చెరుకూరి కాశయ్య, డాక్టర్ రసూల్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు సూరసాని మోహన్‌రెడ్డి మాట్లాడుతూ టిప్పర్ డ్రైవర్ అంటూ చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు అతని పెత్తందారీ విధానానికి నిదర్శనమన్నారు. చంద్రబాబు చేసిన వ్యాఖ్యలకు తగిన మూల్యం చెల్లించాల్సి వస్తోందన్నారు. సమావేశంలో వాసవీసత్ర సముదాయ జాతీయ అధ్యక్షుడు దేవకి వెంకటేశ్వర్లు, బసిరెడ్డి పిచ్చిరెడ్డి, మూలే గోపాల్‌రెడ్డి, సిరుప గోవర్ధన్‌రెడ్డి, దేవకి రాజీవ్, ఎస్‌కే ఖాశింసా, రహిమాన్, నాగూర్‌బీ, భారతి, షకీలా, పఠాన్ బుడే పాల్గొన్నారు.

ఘనంగా ఈస్టర్ వేడుకలు

సీఎస్‌పురం(పామూరు): ఈస్టర్ పండుగను క్రైస్తవులు ఘనంగా నిర్వహించారు. మండలంలోని గణేశునిపల్లి ఆర్‌సీఎం చర్చిలో ఫాదర్ బి.మనోహర్ దైవ సందేశం అందించారు. ప్రేమ, కరుణ, దయ, త్యాగం, సేవ, పాప క్షమాపణలకు ప్రతిరూపం ఏసుక్రీస్తు అని, మానవాళి క్రీస్తు మార్గాన్ని అనుసరించి సన్మార్గంలో ఉండాలన్నారు. ఆర్‌కేపల్లి ఎస్సీ కాలనీలో ఠంబాల శేఖర్ రెడ్డి, ఉపసర్పంచ్ శ్రీనివాసులు అన్నదానం చేశారు.

వెలిగండ్ల: ఏసు క్రీస్తు లోకరక్షకుడని, పాపులను రక్షించేందుకు శిలువపై తన పవిత్రమైన రక్తాన్ని చిందించి మూడో రోజు పునరుద్ధానుడయ్యాడని పాస్టర్లు దైవ సందేశం అందించారు. మండలంలోని వెలిగండ్ల, కంకణంపాడు, మొగళ్లూరు, గోకులం, రామగోపాలపురం, పి.రాళ్లపల్లి, గుడిపాటిపల్లి, వెదుళ్లచెరువు, ఇమ్మడిచెరువు, మోటుపల్లి, నాగులవరం, పూలికుంట్ల, మరపగుంట్ల, నాగిరెడ్డిపల్లి, కొట్టాలపల్లి గ్రామాల్లో ఈస్టర్ పండుగను ఘనంగా నిర్వహించారు.

కందుకూరు రూరల్: ఏసు బోధనలు అనుసరణీయమని కందుకూరు అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ పేర్కొన్నారు. కందుకూరులోని జేడీబీఎం టౌన్ చర్చిలో ఈస్టర్ సందర్భంగా జరిగిన ప్రత్యేక ప్రార్థనలో బుర్రా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి మానవత్వం, మనుషులందరికీ స్వేచ్ఛం కోసం ప్రభువైన ఏసుక్రీస్తు బోధనలు చేశారన్నారు. మానవాళి విముక్తి కోసం ఆ మార్గం తోడ్పడుతుందన్నారు. మహిమ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో ఈస్టర్ ఆరాధన కందుకూరులోని మహిమ ప్రార్థన మందిరంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాస్టర్ జడ వినయ్ అంతోని ప్రత్యేక సందేశాన్ని ఇచ్చారు. మహిమ మినిస్ట్రీస్ వ్యవస్థాపకుడు పాస్టర్ జడ అంతోనిబాబు ప్రత్యేక ఆశీర్వాదాలు అందించారు. మండలంలోని కొండముడుసుపాలెం, ఆనందపురంలలో ఈస్టర్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

టంగుటూరు: మండలంలోని అన్ని గ్రామాల్లో ఈస్టర్ వేడుకలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. పాకల రోడ్డులో ఉన్న న్యూలైఫ్ పరిశుద్ధ ఆరాధన మందిరంలో డాక్టర్ సుదర్శన్ ఈస్టర్ శుభాకాంక్షలు తెలిపి పునరుత్థాన సందేశాన్ని ప్రజలకు అందించారు. హైదరాబాద్ నుంచి వచ్చిన సిస్టర్ రాణి వాక్య పఠనం చేశారు. ఎస్తేరు రాణి, అమృత సుదర్శన్ సమూయేలు, సంఘ సభ్యులు, అధిక సంఖ్యలో విశ్వాసులు పాల్గొన్నారు.



కందుకూరు జెడీబీఎం టౌన్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనల్లో బుర్రా మధుసూదన్ యాదవ్



గణేశునిపల్లిలో దైవసందేశం..



టంగుటూరు న్యూలైఫ్ చర్చిలో..



బుర్రాను మర్యాదపూర్వకంగా కలిసిన కందుకూరు బృందావనం నాయకులు

వైఎస్సార్ సీపీలోకి చేరికలు

కందుకూరు రూరల్: లింగసముద్రం మండలంలోని విశ్వనాథపురం గ్రామానికి చెందిన తెలుగు దేశం పార్టీ నాయకుడు పొడపాటి కృష్ణ టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో చేరారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో కృష్ణకు బుర్రా మధుసూదన్ యాదవ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఉలవపాడు మండలంలోని కరేడు పంచాయతీలోని వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు బుర్రా మధుసూధన్ యాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. పార్టీ గెలుపు కోసం శాయశక్తులా పని చేయాలని నాయకులకు ఆయన సూచించారు. గ్రామస్థాయిలో ప్రతి ఇంటికి వెళ్లి ఎన్నిక ప్రచారం నిర్వహించాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. ఉలవపాడు మండల కేంద్రానికి చెందిన వైఎస్సార్ సీపీ నాయకులు షాముల్, దస్తగిరి, సుల్తాన్ బాషా, అబ్దుల్ ఖాదర్, బాలయ్య, మౌలాలి, మాలకొండయ్య, చంటి తదితరులు బుర్రాను మర్యాదపూర్వకంగా కలిశారు. కందుకూరు పట్టణంలోని ఐదవ వార్డు బృందావనం కాలనీకి చెందిన వైఎస్సార్ సీపీ నాయకులు బుర్రాను మర్యాదపూర్వకంగా కలిశారు. 1వ వార్డుకు చెందిన నాగళ్ల నారయ్య ఆధ్వర్యంలో బాలకృష్ణారెడ్డి, కృష్ణారెడ్డి, నరసింగరావు, నజీర్, అబ్దుల్ తదితరులు బుర్రాను మర్యాదపూరకంగా కలిశారు. పార్టీ కోసం అహర్నిశలు పని చేసి పార్టీ జెండాను రెపరెపలాడించాలని కార్యకర్తలకు బుర్రా సూచించారు.



విశ్వనాథపురం గ్రామానికి చెందిన పొడపాటి కృష్ణను పార్టీకి ఆహ్వానిస్తున్న బుర్రా



బుర్రాను కలిసిన ఒకటో వార్డు నాయకులు

రాష్ట్రానికి 'చంద్ర'గ్రహణం

- వలంటీర్ల సేవలు నిలిపివేయడం దురదృష్టకరం
- వైఎస్సార్ సీపీ అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్



మాట్లాడుతున్న బుర్రా మధుసూదన్ యాదవ్

కందుకూరు రూరల్: ఇంటి వద్దే ఠంచన్‌గా ప్రతి నెలా ఒకటో తేదీనే పింఛన్ తీసుకుంటున్న అవ్వాతాతలపై చంద్రబాబునాయుడికి ఉన్న కపట ప్రేమ ఎంతో బయటపడిందని వైఎస్సార్ సీపీ కందుకూరు అభ్యర్థి బుర్రా మధుసూదన్‌యాదవ్ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో బుర్రా మధుసూదన్ మాట్లాడుతూ వలంటీర్లతో పింఛన్ల పంపిణీ నిలిపివేయాలని చంద్రబాబు తన తొత్తుల ద్వారా ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయడం దురదృష్టకరమన్నారు. తీవ్ర ఎండల్లో అవ్వా తాతలు పింఛన్ కోసం పడిగాపులు కాసే పరిస్థితి మళ్లీ చూడాలనుకుంటున్నారా అని ప్రశ్నించారు. ఇదెక్కడ పైశాచిక ఆనందమో చంద్రబాబుకే తెలియాలన్నారు. కుల, వర్గం, ప్రాంత, పార్టీలను చూడకుండా అర్హతే ప్రామాణికంగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో పింఛన్ అందుతుందని, కానీ చంద్రబాబు పింఛన్ దారులపై కక్ష పెంచుకోవడం ఏంటని మండిపడ్డారు. వైఎస్సార్ సీపీకి ప్రజల్లో ఉన్న ఆదరణ, స్పందన చూసి తట్టుకోలేకే ఇలాంటి కార్యక్రమాలకు దిగజారుతున్నాడని అసహనం వ్యక్తం చేశారు.

పేదల సంక్షేమం జగన్ననతో సాధ్యం



ఇంటింటి ప్రచారంలో బుర్రా వెంకటసాయి

వలేటివారిపాలెం (లింగసముద్రం): పేదల సంక్షేమం జగనన్నతోనే సాధ్యమని వైఎస్సార్ సీపీ కందుకూరు అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ తనయుడు బుర్రా వెంకట సాయి అన్నారు. మండలంలోని అన్నెబోయినపల్లిలో ఆదివారం సాయంత్రం ఇంటింటికి ప్రచారం గ్రామ సర్పంచ్ ఎందోటి మాల్యాద్రి, మాజీ సర్పంచ్ సీమల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా బుర్రా మధుసుదన్ యాదవ్‌ను, ఎంపీగా విజయసాయిరెడ్డిని గెలిపించాలని కోరారు. నవరత్నాల్లో భాగంగా ప్రతి ఇంటికి లబ్ధి చేకూరిందన్నారు. రామాయపట్నం పోర్టు ద్వారా స్థానిక యువకులకు ఎక్కువ ఉద్యోగాలు వస్తాయన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలు కొనసాగాలంటే తిరిగి జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఎంపీపీ పెన్న కిష్టయ్య, మండల కన్వీనర్ తిరుపతి రెడ్డి, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు శ్రీనివాసరావు, మట్ల వేణు యూత్‌ఫోర్స్ తదితరులు ఉన్నారు.

భక్తిశ్రద్ధలతో గోపూజ, మహా నివేదన



మహానివేదనతో ప్రదక్షిణలు చేస్తున్న అర్చకులు, నాయకులు, భక్తులు



గోపూజ నిర్వహిస్తున్న అర్చకులు, పాల్గొన్న భక్తులు

సీఎస్‌పురం(పామూరు): మండలంలోని ప్రఖ్యాత పుణ్యక్షేత్రం మిట్టపాలెం నారాయణస్వామి ఆలయంలో ఆదివారం గోపూజ, మహానివేదన అర్చకులు మంకాల సత్యనారాయణ, శివప్రసాదుశర్మ ఆధ్వర్యంలో వేదమంత్రాలతో ఘనంగా నిర్వహించారు. నారాయణస్వామి మూలవిగ్రహమూర్తికి ఉదయం ప్రత్యేకపూజలు అనంతరం అభిషేకం నిర్వహించారు. అదేవిధంగా గోవుకు అర్చకులు శాస్త్రోక్తంగా గోపూజ చేశారు. ఈ సందర్భంగా భజంత్రీల మేళతాళాల నడుమ మహా నైవేద్యంతో ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి పొంగలిని స్వామికి నైవేద్యంగా సమర్పించారు. దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు, అన్న ప్రసాదం అందజేశారు. ఆలయ వ్యవస్థాపక చైర్మన్ కొమ్మినేని చిన ఆదినారాయణ, మాజీ చైర్మన్ పాములపాటి మాధవప్రసాద్, కొమ్మినేని వెంకట్రావు, మిరియం రామారావు, పరమేశ్వరరావు, భక్తులు, సిబ్బంది పాల్గొన్నారు.